క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు



సుందరయ్య విజ్ఞాన కేంద్రం: టీఎస్‌ఎస్‌పీడీసీఎల్–11 కేవీ అజామ్‌బాద్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏడీఈ విజయ్‌కుమార్ తెలిపారు. 44 నెంబర్ బస్టాప్ ఫీడర్ పరిధిలోని చిలకలగూడ, బ్రహ్మంగారిటెంపుల్, సిరి అపార్ట్‌మెంట్ తదితర ప్రాంతాల్లో 9 గంటల నుంచి 11 గంటల వరకు, సుందర్‌నగర్ ఫీడర్ పరిధిలో సుందర్‌నగర్, కృష్ణనగర్, నెహ్రూనగర్, బోస్ ఫ్యాక్టరీ, కాచిగూడ కమేలా తదితర ప్రాంతాల్లో 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, బౌద్ధనగర్ ఫీడర్ పరిధిలో ఉస్మానియా యూనివర్సిటీ, అమీనాషాప్, కెనరాబ్యాంక్ గల్లీ తదితర ప్రాంతాల్లో 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

కార్పొరేటర్ పాదయాత్ర



స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ రవిచారి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాంనగర్ డివిజన్ కార్పొరేటర్ కె.రవిచారి డివిజన్‌లోని బాగ్‌లింగంపల్లిలో గల హనుమాన్ దేవాలయం సూర్యనగర్‌లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ, తాగునీరు తదితర సమస్యలపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. వెంటనే ఈ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నాయకులు గడ్డం నవీన్ తదితరులున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



మంజూరు పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అంబర్‌పేట: సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదల వైద్యానికి ఎంతో చేయూతనిస్తుందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. బాగ్‌అంబర్‌పేట ధోబిగల్లికి చెందిన కే.సంతోష్‌కుమార్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చొరవ తీసుకుని చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు సిఫారస్సు చేయించారు. రూ. 2.50 లక్షల మంజూరు పత్రాన్ని శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో బాధితుడికి అందజేసి భరోసా ఇచ్చారు. బీఆర్‌ఎస్ నాయకులు మహేష్, చందు, రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ గణపతి దేవాలయానికి విరాళం

చిక్కడపల్లి: ఆర్టీసీక్రాస్‌రోడ్స్‌లోని శ్రీలక్ష్మీగణపతి దేవాలయంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు తనవంతు సాయంగా ఆలయ ధర్మకర్తల మండలి సభ్యుడు డాక్టర్ ఎం.వెంకటరమణ రూ.51వేల చెక్కును ఎమ్మెల్యే ముఠాగోపాల్ చేతుల మీదుగా దేవాలయానికి వెంకటరమణ అందజేశారు. ఈ మేరకు చెక్కును ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్, ఈఓ లక్ష్మారెడ్డికి శుక్రవారం సాయంత్రం అందజేశారు.

తొలి ఖండకావ్య రచయిత జగన్నాథాచార్యులు

చిక్కడపల్లి: రైతులపై తొలి ఖండకావ్య రచయితగా వానమామలై జగన్నాథాచార్యులు ఖ్యాతి పొందారని తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ అయాచితం శ్రీధర్ అన్నారు. త్యాగరాయగానసభ ఆధ్వర్యంలో శుక్రవారం రైతు ప్రశస్తి వానమామలై జగన్నాథాచార్యులు సంస్మరణ సమావేశం గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీధర్ మాట్లాడుతూ.. జగన్నాథాచార్యుల సాహిత్యం నేడు ప్రచారం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన సాహితీకృషిని వివరించారు. కథక్ నాట్యగురువు పండిట్ అంజిబాబు, సినీ నిర్మాత రామసత్యనారాయణ, కళాపోషకుడు, అవోపా హైదరాబాద్ మాజీ అధ్యక్షుడు పీఎస్ఆర్ మూర్తి పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న డాక్టర్ శ్రీధర్, కళా జనార్దనమూర్తి

శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ సేవలు చిరస్మరణీయం



శ్యామప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ ఎస్.గౌతంరావు తదితరులు

అంబర్‌పేట: అంతరించి పోతున్న వృక్ష సంపదను పెంచి ప్రకృతి సమతుల్యతను పెంచాల్సిన బాధ్యత ప్రతి పౌరునిదని బీజేపీ మధ్యప్రదేశ్ ఇన్‌చార్జ్ మురళీధర్‌రావు అన్నారు. శుక్రవారం బాగ్ అంబర్‌పేటలో జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్‌ను నిర్వహించారు. కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి, బీజేపీ గద్వాల జిల్లా ఇన్‌చార్జ్ వెంకట్‌రెడ్డిలతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్థానిక ఏటీఐ సంస్థ ప్రాంగణంలో మొక్కలు నాటి శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ దేశానికి అందించిన సేవలను మురళీధర్‌రావు ఈ సందర్భంగా గుర్తు చేశారు. బీజేపీ నాయకులు చుక్క జగన్, అజయ్‌కుమార్, రమేష్‌ముదిరాజ్, దత్తు, విజయ్, శేఖర్ తదితరులున్నారు.

◆ అంబర్‌పేట డివిజన్‌లో బీజేపీ డివిజన్ అధ్యక్షులు నాగభూషణంచారి ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్‌ను నిర్వహించారు. బీజేపీ నాయకులు ఆనంద్‌గౌడ్, భిక్షపతి, యశ్వంత్, నవీన్‌రెడ్డి, యాదగిరి, ఎస్‌ఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

◆ గోల్నాక డివిజన్‌లో డివిజన్ కన్వీనర్ మూల రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో బలిదాన్ దివాస్‌ను నిర్వహించారు. రాంచందర్, రాజేష్, సలీం, ఈశ్వర్ తదితరులున్నారు.

చిక్కడపల్లి: డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చేసిన అంకురార్పణ నేడు బీజేపీ రూపంలో మహావృక్షంగా విస్తరించిందని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీవినయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చిక్కడపల్లి వినాయక జ్ఞాన మందిర్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొని మొక్కలు నాటారు. బీజేపీ యువనేత వినయ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు రత్నసాయిచంద్, విస్తారక్ హరీష్, సత్తిరెడ్డి, సురేష్, శ్రీనివాస్, ప్రకాష్‌యాదవ్ పాల్గొన్నారు.

కాచిగూడ: భారతీయ రాజకీయ చరిత్రలో డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీకి ఒక ప్రత్యేకమైన చరిత్ర ఉందని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.గౌతంరావు అన్నారు. శుక్రవారం బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా గౌతంరావు మాట్లాడుతూ.. జాతీయవాదాన్ని విస్తరించడం కోసం, హిందుత్వవాదాన్ని బలోపేతం చేసే దిశగా ఆయన బలమైన అడుగులు వేశారన్నారు. భారతీయ జనసంఘ్ పార్టీని స్థాపించి ఎంతోమంది రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. వెంకట్‌రెడ్డి, పద్మావెంకట్‌రెడ్డి, కేశబోయిన శ్రీధర్, ఏ.సూర్యప్రకాష్ సింగ్, వనం రమేష్, కృష్ణాగౌడ్, శ్యాంరాజ్, ప్రవీణ్, జగన్, మల్లికార్జున్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



ఏటీఐ ప్రాంగణంలో మొక్కలు నాటుతున్న బీజేపీ మధ్యప్రదేశ్ ఇన్‌చార్జ్ మురళీధర్‌రావు



అంబర్‌పేటలో నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు



మొక్కలు నాటుతున్న పావనీవినయ్‌కుమార్

అందరికి సైన్స్ ఫలాలు అందాలి : ఏఐపీఎఫ్



మాట్లాడుతున్న అనిల్ రాజింవాలె

కాచిగూడ: సమాజంలో అందరికి సైన్స్ ఫలాలు అందాలని 'ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ ఫోరం' (ఏఐపీఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శి అనిల్ రాజింవాలె అన్నారు. సైన్స్‌లో ప్రస్తుతం అనేక కొత్త మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. శాస్త్రీయ దృక్పదాన్ని సైన్స్ ఆలోచనను సమాజంలోని అన్ని వర్గాల్లో పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఏఐపీఎఫ్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని ఏఐటీయూసీ కార్యాలయంలో 'ఇన్ డిఫెన్స్ ఆఫ్ సైంటిఫిక్ అవుట్ లుక్' అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా రాజింవాలె మాట్లాడుతూ.. సైన్స్ 19వ శతాబ్దం నుంచి సైంటిస్టు న్యూటన్ నుంచి కొత్త పుంతలు తొక్కిందని స్పష్టం చేశారు. పారిశ్రామిక రంగంలో టెక్నాలజీని ఎలా ఉపయోగించుకోవాలో అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని ఈ రంగంలో టెక్నాలజీ ఓ విప్లవాన్ని సృష్టించిందన్నారు. తదానంతరం యాంత్రీకరణ వినియోగం పెరిగిందన్నారు. ఏఐపీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ రజని, వీఎస్ బోస్, యుగల్‌రాయ్ తదితరులు పాల్గొన్నారు.

'రేణుకా ఎల్లమ్మ ఆలయాన్ని అపవిత్రం చేసిన మంత్రి'



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి

కాచిగూడ: బల్కంపేట రేణుకాఎల్లమ్మ అమ్మవారి కల్యాణ కార్యక్రమం ముగిసిన అనంతరం మంత్రి తలసాని ఆలయ ప్రాంగణంలో బహిరంగంగా ఉమ్మి వేసి అమ్మవారి ఆలయాన్ని అపవిత్రం చేశారని బీజేపీ నేత, మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఈ ఘటనకు సంబంధించిన వీడియో వైరల్ కావడంతో ఇది ప్రజల ఆగ్రహానికి గురిచేస్తోందని అభిప్రాయపడ్డారు. ఈ నెల 25న గోల్కొండ బోనాలు, జూలై 9న సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి బోనాలు, జూలై 16న హైదరాబాద్ బోనాల పండుగను నిర్వహించుకుంటారని ఆలయాలను సందర్శించడానికి వెళ్లే ముందు కనీసం ఒకరోజు ముందుగా పొగాకు ఉత్పత్తులను తినడం, నమలడం మానేయాలని మంత్రికి శశిధర్ రెడ్డి సూచించారు. బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా డాక్టర్ ఎస్.గౌతంరావు, రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్లు కొంతం దీపిక, సుచిత్ర తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహించాలి



'ఒలింపిక్ డే' రన్‌లో పాల్గొన్న డాక్టర్ పి.జొనాథన్ ధర్మరాజు

కాచిగూడ: జాతీయ సమైక్యతను పెంపొందించే క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహించాలని వైఎంసీఏ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు డాక్టర్ పి.జొనాథన్ ధర్మరాజు అన్నారు. నారాయణగూడ వైఎంసీఏ క్రీడా మైదానంలో శుక్రవారం నిర్వహించిన 37వ ఎడిషన్ ఒలింపిక్ డే రన్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని రాష్ట్రం, దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన కోరారు. ఒలింపిక్ క్రీడా స్ఫూర్తిని విద్యార్థులలో నింపడం కోసం ఒలింపిక్ డే నిర్వహించడం జరిగిందన్నారు. భారత క్రీడాకారులు ఒలింపిక్ స్థాయి క్రీడల్లో పతకాలను గెలుచుకోవడం దేశానికి గర్వంగా ఉందన్నారు. భవిష్యత్తులో తెలంగాణ నుంచి ఎక్కువ మంది ఒలింపిక్ స్థాయి క్రీడల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. దక్షిణ మధ్య రైల్వే స్పోర్ట్స్ ఆఫీసర్, ఇంటర్నేషనల్ మాజీ అథ్లెట్ డాక్టర్ ఎస్.రామిరెడ్డి, తెలంగాణ ఆర్టీసీ స్పోర్ట్స్ ఆఫీసర్, భారత వాలీబాల్ జట్టు మాజీ కెప్టెన్ కర్ణం వెంకటనారాయణ, జాతీయ మాజీ చాంపియన్ సద్గురు తదితరులు ఒలింపిక్ టార్చ్‌తో రన్‌ను ప్రారంభించారు. వైఎంసీఏ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి ప్రిస్టిలీ గైస్, వినయస్వరూప్, ఒలింపిక్ డే కో చైర్మన్ వంశీ మోహన, కన్వీనర్ లక్ష్మయ్య, కో– కన్వీనర్ విజయ్‌శేఖర్, పర్వతాలగౌడ్, లక్ష్మీకాంతం, చిత్ర, రవీందర్‌రావు, లక్ష్మీనారాయణ, పీ.డీ.రెడ్డి, రెవరెండ్ డాక్టర్ రాజేశ్వర్ సాలమన్, క్రిష్ణ, డాక్టర్ జీఎస్ గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు విజయవంతం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, ముఠా జైసింహ తదితరులు

ముషీరాబాద్: నియోజకవర్గంలో 20 రోజుల పాటు జరిగిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేసిన వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే ముఠా గోపాల్ కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ.. అభివృద్ధిని అడుగడుగునా అడ్డుకుంటుందని ఎమ్మెల్యే ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు కర్రు కాల్చి వాతపెడతారని అభిప్రాయపడ్డారు. జూన్ 2వ తేదీ నుంచి 22వ తేదీ వరకు కొట్లాడి తెచ్చుకున్న స్వ రాష్ట్రంలో గత 9 ఏళ్లల్లో వివిధ రంగాల్లో జరిగిన అభివృద్ధిని చర్చించుకునేందుకు సీఎం కేసీఆర్ 20 రోజుల పాటు అవకాశం కల్పించారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి, రెండు సమాంతరంగా జరిపిన చరిత్ర ముఖ్యమంత్రిదేనని కొనియాడారు. నియోజకవర్గంలో త్వరలోనే ఇందిరాపార్కు నుంచి వీఎస్‌టీ వరకు స్టీల్ బ్రిడ్జిని ప్రారంభిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో రూ.44 కోట్లతో కొత్త భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్, బీజేపీలు తమ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు ముఠా జైసింహ, ముచ్చకుర్తి ప్రభాకర్, డివిజన్ అధ్యక్షులు ఆర్.మోజెస్, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింగ్‌ప్రసాద్, శ్రీధర్‌రెడ్డి, రాకేష్, వల్లాల శ్యామ్‌యాదవ్, సీనియర్ నాయకులు తదితరులున్నారు.

ప్రతిభను ప్రోత్సహించాలి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ప్రతిభ గల విద్యార్థులను గుర్తించి ప్రోత్సహిస్తామని నాయిని నర్సింహ్మారెడ్డి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లిలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో ఎస్ఎస్‌సీలో 9.8 జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ.10 వేల చొప్పున నగదు బహుమతిని ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం కేసీఆర్ బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల అభ్యున్నతికి సంక్షేమ హాస్టళ్లను అభివృద్ధి చేశామన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. నాయిని ఫౌండేషన్ ఉపాధ్యక్షులు నాయిని దేవేందర్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ వాణిశ్రీ, రేషం మల్లేష్, నేత శ్రీనివాస్, కాల్వ గోపి, వెంకటేశ్వర్, సిరిగిరి శ్యామ్, సిరిగిరి కిరణ్, కార్తీక్‌యాదవ్, కల్పన తదితరులు పాల్గొన్నారు.

కార్మికశాఖ ప్రభుత్వ న్యాయవాదికి సన్మానం



చిక్కడపల్లి: తెలంగాణ అసిస్టెంట్ లేబర్ కమిషనర్స్ రాష్ట్ర అధ్యక్షుడు జాసన్ కార్మికశాఖ ప్రభుత్వ న్యాయవాది డీ.ఎల్. పాండును కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా శుక్రవారం జాసన్ మాట్లాడుతూ.. పాండు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రసాధన ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. ఉమ్మడి న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేశారన్నారు. నేడు కార్మికశాఖ ప్రభుత్వ న్యాయవాదిగా ఆయనను నియమించినందుకు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించిన వారికి పదవులు ఇవ్వడం అభినందనీయమన్నారు.

ముస్లిం శ్మశానవాటిక పనుల పర్యవేక్షణ

అంబర్‌పేట: ముస్లిం శ్మశానవాటిక నిర్మాణం సకాలంలో పూర్తి చేయడానికి తన వంతు కృషి చేస్తానని అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం అలీకేఫ్ చౌరస్తా మూసి పరివాహక ప్రాంతంలో నిర్మిస్తున్న కబరిస్తాన్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆదేశాల మేరకే పనులను పర్యవేక్షిస్తున్నట్లు కార్పొరేటర్ తెలిపారు.

అభివృద్ధి పనుల పరిశీలన

చిక్కడపల్లి: గాంధీనగర్ డివిజన్ గాంధీనగర్ సురభి పార్కులో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా వాకర్స్ కోసం టైల్స్ పాత్‌వే ఏర్పాటు చేస్తున్నారు. లాన్‌ను కూడా ఏర్పాటు చేసే పనులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా స్థానికుల విజ్ఞప్తి మేరకు స్పందించిన ఎమ్మెల్యే ముఠాగోపాల్ ఆదేశాలతో శుక్రవారం డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రాకేష్‌కుమార్ పర్యవేక్షణలో ఆ పార్టీ నేతలు పరిశీలించారు. ఎర్రం శ్రీనివాస్ గుప్తా, శ్రీకాంత్, ఆకుల శ్రీనివాస్, గుండు జగదీష్‌బాబు, ఎస్టీ ప్రేమ్, ఆనంద్‌కుమార్, చందు తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారంలో పాదయాత్ర చేస్తున్న ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్



బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు వనం రమేశ్.

డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలి : బీజేపీ ఎంపీ లక్ష్మణ్

ముషీరాబాద్: రాష్ట్రంలో అవినీతి, కుటుంబ పాలన వ్యవస్థ పోవాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. ప్రజలు రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ పాలనకు చరమగీతం పాడి బీజేపీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. శుక్రవారం ముషీరాబాద్‌లోని బాపూజీనగర్, భరత్‌నగర్, గంగపుత్రకాలనీ తదితర ప్రాంతాల్లో డివిజన్ కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటికి బీజేపీ కార్యక్రమానికి డాక్టర్ కె.లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో అవినీతి రహిత పాలన బీజేపీతోనే సాధ్యమన్నారు. డిజిటల్ వ్యవస్థతో దళారి వ్యవస్థకు ప్రధాని మోదీ రూపుమాపారన్నారు. వచ్చే ఎన్నికల్లో ముషీరాబాద్‌లో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్, ముషీరాబాద్ డివిజన్ బీజేపీ అధ్యక్ష, కార్యదర్శులు బద్రినారాయణ, కంచికుమార్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జమాల్‌పురి నందు, బీజేవైఎం నగర కార్యదర్శి అనిల్‌కుమార్, నాయకులు వాసు, లక్ష్మణ్, రాజు పాల్గొన్నారు.

నల్లకుంట: హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ వనం రమేశ్ ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. బీజేపీ నాయకులు శిరీష, సాయిబాబా, బానయ్య, వెంకటేశ్‌గౌడ్, ఈశ్వర్, భాస్కర్, యాదమ్మ, సుమిత్ర తదితరులున్నారు.

కవాడిగూడ: కవాడిగూడ కార్పొరేటర్ జి.రచనశ్రీ ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో భాగంగా కవాడిగూడ డివిజన్ బూత్ నెంబర్ 43 తాళ్లబస్తీలో శుక్రవారం ఇంటింటికి సందర్శించి గత తొమ్మిదేళ్లల్లో బీజేపీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ.. కరపత్రాలను పంపిణీ చేశారు. డి.శ్రీనివాస్‌ముదిరాజ్, వెంకటేష్, శ్రీనివాస్‌ముదిరాజ్, ప్రభాకర్, శివరాజ్, మోహన్‌సాయి నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

◆ సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాష్ట్రంలో కేసీఆర్ అవినీతి పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చాతిరి పార్థసారధి సగర అన్నారు. బీజేపీ రాష్ట్ర పిలుపు మేరకు శుక్రవారం మహాసంపర్క్ అభియాన్‌లో భాగంగా చిక్కడపల్లిలోని వివిధ బూత్‌లలో ప్రధాని నరేంద్రమోదీ 9 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. బీజేపీ నాయకులు జైపాల్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు అరుణ్‌కుమార్, సురేష్, వేణుగోపాల్, జ్యోతి, హర్ష, రష్మీ తదితరులున్నారు.



దోమలగూడ తాళ్లబస్తీలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీజేపీ నేతలు



ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేస్తున్న చాతిరి పార్థసారధి సగర

విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని వినతి



వినతిపత్రం ఇస్తున్న పీడీఎస్‌యూ నాయకులు



ఉన్నత విద్యామండలి కార్యదర్శి శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కాచిగూడ: యూనివర్సిటీ హోదా, గుర్తింపు లేకుండా అక్రమంగా ఫీజు వసూళ్లకు పాల్పడుతూ.. అడ్మిషన్లు నిర్వహించిన కళాశాలల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు వలీ ఉల్లా ఖాద్రీ కె.ధర్మేంద్ర, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నిర్లకంటి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. 'గురునానక్, శ్రీనిధి విద్యాసంస్థల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలని' కోరుతూ.. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యదర్శి శ్రీనివాసరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2022 విద్యా సంవత్సరంలో 5 ప్రైవేట్ యూనివర్సిటీల బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిందని ఈ బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంటే తమకు పూర్తి గుర్తింపు, హోదా వచ్చిందని ఈ రెండు యూనివర్సిటీలు యథేచ్ఛగా అడ్మిషన్లు నిర్వహించడం చట్ట విరుద్ధమని తక్షణమే ఈ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ముషీరాబాద్: రాష్ట్రంలో కార్పొరేట్, ప్రైవేటు విద్యాలయాల్లో ఫీజుల పేరుతో వేధింపులకు గురిచేస్తున్న శ్రీచైతన్య, నారాయణ లాంటి విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ లింగయ్య, ఇంటర్మీడియట్ విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు పెద్దింటి రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి ఆజాద్ మాట్లాడుతూ.. విద్యార్థుల పోరాటాలు, త్యాగాలతో తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా పుస్తకాలు, డ్రెస్‌లు, బూట్లు, టై, బెల్టు తదితర పేర్లతో వేలాది రూపాయల ఫీజుల దోపిడీకి పాల్పడుతుందన్నారు. దీనిని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.

సెంట్రింగ్ కార్మికులను ఆదుకోవాలి



కవాడిగూడ: గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కార్మికులు ప్రమాదవశాత్తు కిందపడి చనిపోతే రాష్ట్ర ప్రభుత్వం కార్మికశాఖ అధికారులు కార్మికుడికి చెల్లించే నష్టపరిహారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్ ప్రామాణికంగా తీసుకుని చెల్లించాలని గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్, కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణ, చైర్మన్ పరశురాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎండీ చాంద్‌పాషా, కోశాధికారి విష్ణువర్ధన్‌రెడ్డిలు కోరారు. శుక్రవారం అసోసియేషన్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. విధి నిర్వహణలో సెంట్రింగ్ కార్మికులు ప్రమాదవశాత్తు చనిపోతే స్థానిక పోలీస్‌స్టేషన్ ఎఫ్ఐఆర్ ఆధారంగా వారి కుటుంబసభ్యులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యంతో పాటు ఉచితబస్సు రవాణా సౌకర్యాం కల్పించాలని కోరారు. ఈ సమస్యలపై మంత్రి మల్లారెడ్డి, కార్మికశాఖ అధికారులు స్పందించి సెంట్రింగ్, భవన నిర్మాణ కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శులు ఆకుల ప్రవీణ్, అహ్మద్, మీర్జా చౌకత్‌బేగ్ కార్మికులు పాల్గొన్నారు.

'ఉపా' చట్టాన్ని రద్దు చేయాలి

తాడ్వాయి కుట్ర కేసును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్



మాట్లాడుతున్న ఆమ్‌ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ సుధాకర్ తదితరులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'ఉపా' చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని తాడ్వాయి కుట్ర కేసును ఎత్తివేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమాక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తాడ్వాయి కుట్ర కేసులో ప్రొఫెసర్ హరగోపాల్‌తో పాటు అక్రమంగా మోపిన అందరిపై కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ.. రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ సుధాకర్, బీఎస్‌పీ రాష్ట్ర కో–ఆర్డినేటర్ డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్, ఏఐకేఎంఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, పౌరహక్కుల సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ లక్ష్మణ్, ప్రొఫెసర్ కోదండరామ్ తదితరులు పాల్గొని మాట్లాడారు. ఏ దేశమైన దేశ సమగ్రతను కాపాడే విషయంలో చట్టాలను తీసుకువస్తుందని ఇలాంటి నిర్బంధ చట్టాలను తీసుకురావడం విచారకరమన్నారు. ప్రభుత్వాలు ప్రశ్నించే వారిపైన ఇలాంటి కుట్రకేసులు ఉపయోగించి జైలులో పెడుతున్నారని విమర్శించారు. 'కేంద్ర హోంమంత్రి అమిత్‌షా గతంలో ఓ సమావేశంలో 2022 వరకు మావోయిస్టులు లేకుండా చేస్తామని కమ్యూనిస్టులను అంతం చేస్తామని చెప్పారని దీనిలో భాగంగానే అక్రమ నిర్బంధ చట్టాలను ప్రయోగిస్తున్నారని' ఆరోపించారు. సీపీఐ(ఎంఎల్) న్యూ డెమాక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాదినేని వెంకటేశ్వర్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, పీఓడబ్ల్యూ సంధ్య, వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లు రవి, ప్రముఖ కవి జయరాజు, విమలక్క, టీపీఎఫ్ అధ్యక్షుడు రవిచంద్ర, గోవర్ధన్, ప్రసాదన్న, డీపీటీఎఫ్ నాయకులు రవీందర్, ఆర్ఎస్‌పీ నాయకులు జానకీరాములుతో పాటు ప్రజాసంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు.